## త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా
# సమీకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవం


నిర్మల్ జిల్లాలోని ఎల్లపెల్లి గ్రామంలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నూతన కలెక్టరేట్ భవనం దృశ్యం

2 లో..

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :* నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎల్లపెల్లి గ్రామ సమీపంలో నిర్మించిన నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.


# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శనివారం 27, మే 2023 8 పేజీలు


## జూన్ 22 నుంచి ఆషాఢ....

- ఉత్సవాల నిర్వహణకు రూ.15 కోట్లు
- బోనాల ఉత్సవాల నిర్వహణపై మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి సమీక్ష



# బోనాలు ప్రారంభం



2 లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* హైదరాబాద్‌లో ఆషాడ బోనాల జాతర వచ్చే నెల 22న ప్రారంభం కానుంది. నెలరోజుల పాటు జరిగే ఈ ఉత్స వాలు గోల్కొండ కోట లోని జగదాంబికా మహం కాళి (ఎల్లమ్మ) అమ్మ వారికి తొలి బోనంతో ఉత్స వాలు మొదలవు తాయని మంత్రులు తెలిపారు.


మాట్లాడుతున్న మంత్రుల దృశ్యం





2లో..

## రోగులకు మెరుగైన వైద్య సేవలు
# అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :* జిల్లాలోని గర్భిణులు, రోగులు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణతో కలిసి ఫార్మసిస్టులు, కంపౌండర్లు, ఎంపిహెచ్‌లతో గర్భిణులు, రోగులకు అందించే వైద్య సేవలతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళల వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, గర్భిణులకు ప్రతీనెల క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు.



2 లో..

## పాడి రైతులను ఆర్థికంగా
# ఆదుకోవాలి

... జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి




*వాంకిడి, ప్రభాతవార్త :* వాంకిడి మండలంలోని ఖమాన గ్రామ పంచా యతీలో విజయ డెయిరీ ఆధ్వ ర్యంలో నడుస్తున్న పాల సేకరణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సందర్శించారు. ఈ సందర్బంగా పాల కేంద్రములో పాల సేకరణకు సంబం ధించిన వివరాలను స్థానిక పశు మిత్రను అడిగి తెలుసుకున్నారు.

# పాడి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి

వాంకిడి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** వాంకిడి మండలంలోని ఖమాన గ్రామ పంచాయతీలో విజయ డెయిరీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాల సేకరణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సందర్శించారు. ఈ సందర్భంగా పాల కేంద్రములో పాల సేకరణకు సంబంధించిన వివరాలను స్థానిక పశు మిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాల కేంద్రంలో రోజువారిగా పాలు పోస్తున్న వారి కుటుంబాల్లో వివాహం జరిగితే రూ. 5 వేల ప్రోత్సాహకంగా ఇవ్వడం జరుగుతుందని, ఖమాన గ్రామ పంచాయతీలో పాడి రైతు కుటుంబంలో వివాహం జరగడంతో 5 వేల చెక్‌ను అంకుస్ లక్ష్మికి విజయ డైరీ డీడీ మధుసూధన్‌రావుతో



కలిసి అందజేయడం జరిగింది. అనంతరం ఉపాధి హామీ పథకంలో పశువుల షెడ్లు కట్టుకునే అవకాశం ఉందని, పశువులు ఉన్న రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనం తరం ఖమాన, వెలిగి, లక్ష్మిపూర్ గ్రామ పంచాయ తీలలో ఉన్న నర్స రీలను సందర్శించారు. త్వరగా పెరిగే విత్తనాలను నాటాలని పలు సూచనలు చేశారు. వెలిగి గ్రామ పంచాయతీలో ఉన్న ఆశ్రమ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. వెలిగి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ సక్రమంగా రావడం లేదని, వాంకిడిలో నివాసం ఉంటున్నారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీలో మన ఊరు మనబడి పథకంలో భాగంగా చేపడుతున్న ప్రహారం గోడ, కిచన్ షెడ్, టాయ్లేట్ నిర్మాణాలను పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక ఎంపీడీఓ శివకుమార్, ఏపీఓ శ్రావన్, టీఏ తిరుపతి, ఖమాన సర్పంచ్ పెందూర్ పవన్, కార్యదర్శి వెలిగి సర్పంచ్, వెలిగి ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలోని గర్భిణులు, రోగులు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణతో కలిసి ఫార్మసిస్టులు, కంపౌండర్లు, ఎంపిహెచ్‌లతో గర్భిణులు, రోగులకు అందించే వైద్య సేవలతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళల వివరాలు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని, గర్భిణులకు ప్రతీనెల క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. గైనకా లజిస్ట్ అందుబాటులో ఉండాలని, రేడియా లజిస్ట్ పర్యవేక్షణలో పరీక్షలు చేయాలని తెలిపారు. రక్తహీనత సమస్య, హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నేషనల్



హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వైద్యాధికారులను అవస రమైన మేరక పొరుగు సేవలో పద్దతిన నియమించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### -- ముగ్గురికి తీవ్ర గాయాలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని కేశవపట్నం శివారులో శుక్రవారం జాతీయ రహదారిపై ఓ టిఎస్ఆర్టీసి అద్దె బస్సు కారును ఢీకొన్న ఘటనలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని గ్రామస్థులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. హుజురాబాద్ వైపు నుండి కరీంనగర్ వైపుకు వేములవాడకు వెళ్తున్న సైదాపూర్ మండలం అమ్మనగుర్తి గ్రామానికి చెందిన ఖమ్మం మల్లేశం, వేములవాడకు చెందిన చేను శ్రీనివాస్ వేములవాడకు బయలుదేరిన మార్గమధ్యంలోని కేశవపట్నం శివారులో మొలంగూర్ నల్ల వెంకయ్య పల్లె క్రాస్ సమీపాన జాతీయ రహదారిపై ఓ చెట్టు పడి ఉండడంతో దానిని, కారు తప్పించబోగా సిరిసిల్ల శ్రీనివాస్ తలకు తీవ్ర గాయాలు, ముగ్గురికి గాయాలై పెను ప్రమాదం తప్పిందని, క్షతగాత్రులను 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఘటన స్థలాన్ని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు.

## విత్తన విక్రయదారులపై విజిలెన్స్ అధికారుల దాడులు

ఎలిగేడు, ప్రభాతవార్త :

శుక్రవారం ఎలిగేడు మండలల కేంద్రంలో ఉన్న విత్తన దుకాణాలను జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ ఇన్స్పెక్టర్ కృష్ణ, మండల వ్యవసాయ అధికారి యం. ఉమాపతిలు తనిఖీ చేయడం జరిగినది. ఇట్టి తనికీ నకిలీ విత్తనాలు గురించి చేస్తూ, సంబంధిత పత్రాలను ,స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులు కూడా పరిశీలించడం జరిగింది. నకిలీ విత్తనాలు ఏమి లేవని నిర్ధారణ అయినది. నకిలీ విత్తనాలు అమ్మవద్దని సూచించడం జరిగింది. ఇందులో రాఘవేంద్ర సీడ్ దుకాణం, శ్రీ సాయి సీడ్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగినది.

## చిగురుమామిడి మండలానికి 12లక్షలతో 20ప్యాడీ క్లీనర్లు, 280 టార్పాలిన్లు పంపిణీ

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ప్యాక్స్ చైర్మెన్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలో ప్రతి సీజన్‌లో వేలాది క్వింటాళ్ళ వరి ధాన్య సేకరణలో సింగిల్‌విండో, ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసి కొనుగోల్లు జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే ఇట్టి కేంద్రాల్లోకి రైతులు ధాన్యం తెచ్చిన తర్వాత అకాల వర్షాల కారణంగా పడే ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. రైతుల కష్టాలు దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ చిగురుమామిడి మండలానికి సుమారు 12లక్షల రూపాయల విలువ గల 20ప్యాడీ క్లీనర్లు, 280 టార్పాలిన్లు శుక్రవారం రోజున పంపిణీ చేసినట్లు ఇందులో ప్యాడీ క్లీనర్లు సింగిల్ విండోకు 12, ఐకేపీకి 03, డీసీఎంఎస్‌కు 05 చొప్పున కేటాయించినట్లు సింగిల్‌విండో చైర్మెన్ జంగ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు చైర్మెన్ రమణారెడ్డి, ఐకేపీ అధికారులు, డీసీఎంఎస్ అధికారులు, నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిత, వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పోరండ్లలో ఘనంగా పోచమ్మ బోనాలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

మండలంలోని పోరండ్ల గ్రామంలో పోచమ్మ పున: ప్రతిష్ట జరిగి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవంను సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో గ్రామస్థులు పోచమ్మబోనాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనమేత్తుకోని డప్పు చప్పులు శివ సత్తుల నృత్యాలతో ఉరేగింపుగా ఆలయానికి వెళ్లి పోచమ్మ దేవతకు మొక్కులు తీర్చుకున్నారు. ఊరంతా చల్లగా ఉండాలని పాడి పంటలు బాగుండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అర్చకులు శేశాచారి, శ్రీధర చారి పాల్గోన్నారు

## జూన్ 22 నుంచి ఆషాడ బోనాలు ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** హైదరాబాద్‌లో ఆషాడ బోనాల జాతర వచ్చే నెల 22న ప్రారంభం కానుంది. నెలరోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు గోల్కొండ కోటలోని జగదాంబికా మహంకాళి(ఎల్లమ్మ) అమ్మవారికి తొలిబోనంతో ఉత్సవాలు మొదలవుతాయని మంత్రులు తెలిపారు. హైదరాబాద్ బేగంపేటలోని హరిత ప్లాజాలో బోనాల ఏర్పాట్లపై మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మేయర్ విజయలక్ష్మి, డిజిపి అంజనీ కుమార్, శాంతికుమారి, మేయర్ విజయలక్ష్మి, డీజీపీ అంజనీ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ జూన్ 22న గోల్కొండలో ఆషాడ బోనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. జూలై 9న సికింద్రాబాద్ మహంకాళి బోనాలు, వచ్చే 10న రంగం నిర్వహిస్తామని అన్నారు. జూలై 16న ఓల్డ్ సిటీలో బోనాలు, 17న ఉమ్మడి దేవాలయాల ఆధ్వర్యంలో ఊరేగింపు ఉంటుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల ఉత్సవాలను సీఎం కేసీఆర్ రాష్ట్ర పండుగగా ప్రకటించారని పేర్కొన్నారు. మన సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేవిధంగా బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈయేడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించిందన్నారు.

## త్వరలో సీఎం కేసీఆర్ చేతులమీదుగా సమీకృత కలెక్టరేట్ ప్రారంభోత్సవం

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎల్లపెల్లి గ్రామ సమీపంలో నిర్మించిన నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు పలుమార్లు నూతన సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలిస్తూ వెంట వెంటనే పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది. ఎట్టకేలకు నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులు పూర్తికావడంతో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని అధికారులు పేర్కొన్నారు. అలాగే నూతన కలెక్టరేట్ భవన సమీపంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి.

## బుగ్గారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సందీప్

### సన్మానించిన మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్

బుగ్గారం, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం ఎస్సైగా ఎస్.సందీప్ బదిలీపై రాగా శుక్రవారం శ్రీము త్యాల పోచమ్మ, నల్లపోచమ్మ ఆల యాన్ని దర్శించుకుని అనం తరం బుగ్గారం ఎస్సైగా బాధ్య తలు స్వీక రించారు. అనంతరం వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బుగ్గారం మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్, బుగ్గారం మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్ కళ్యాణి అకాడమీ హైట్స్ పాఠశాల ప్రిన్సిపల్ దూడ జీవన్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ బుగ్గారం పట్టణ అధ్యక్షులు నక్క శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకై ప్రతీ ఒక్కరు కంకణం కట్టుకోవాలి

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**



క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ప్రతీ ఒక్కరూ కంకణం కట్టుకోవాలని డాక్టర్, ప్రోగ్రాం అధికారి రవీంధర్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. లోకేశ్వరం మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు నిక్షయ దివస్(టిబి) క్షయ వ్యాధి నిర్మూలించడానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ 2025 సంవత్సరం నాటికి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని, క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమాజంలో ప్రజలందరూ ఆరోగ్యంతో ఉండాలని, ప్రతీ ఒక్కరూ తమవంతు సహాయసహకారాలు అందించాలన్నారు. అందరి సహకారంతో క్షయవ్యాధిని పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు తగ్గనప్పుడు తెమడ పడడం, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే దగ్గరలోని ప్రభుత్వ దవాఖానాలో పూర్తిగా ఉచితంగా పరీక్షలు చేస్తారనఇ తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ లాలయ్య, హెల్త్ అసిస్టెంట్స్ గంగారాం, గంగన్న, ఆశా వర్కర్లు నంద గోదావరి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి

### - ఐటీడీఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్‌కుమార్

**ఉట్నూర్, ప్రభాతవార్త:**



సహజ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం రైతుల భాగస్వామ్యంతో పని చేస్తున్న వివిధ రకాల ఎన్‌జీఓ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు నేచరల్ ఫార్మింగ్ సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ ఎన్‌జీఓల ప్రతినిధులు కె.విఠల్‌రావు, కె.సత్యనారాయణ, బి. నవీణ్, ఎం కమలాకర్, మంగమ్మ పాల్గొన్నారు.

## మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజేపి మహజన్ సంప్కర్ అభియాన్ కార్యక్రమాన్ని శక్తి భూత్ కమిటిలు విజయవంతం చేయాలని జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి గోపి అన్నారు. శుక్రవారం జిల్లా శక్తి భూత్ కమటి, కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బిజేపి తొమ్మిది సంవత్సరాల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళందుకు మే 30నుండి జూన్ 30వరకు మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలను వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ ఆడేపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, బర్కం లక్ష్మి తదితరలు పాల్గొన్నారు.

## ఓదెలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎల్. కమల కుమారి మాట్లాడుతూ.. ఆయుర్వేదం అంటేనే ఆయుష్‌ను పెంచే మందులని వారు పేర్కొన్నారు. ఈ మందులు బలానికి, కీళ్ళ నొప్పులకు, దగ్గు, జలుబు, అంమొలలు మొదలగు వ్యాధులకు ఆయుర్వేద మందులు ఉచితంగా ఇస్తామని మనం తినే ఆహార అలవాట్లకు కొన్ని తగ్గించుకోవాలని మన ఆరోగ్యానికి సంబంధించిన ఆహారాన్ని మనం తినాలని వారన్నారు. అనంతరం సంబంధిత వ్యాధీ గ్రస్థులకు చెక్ అప్ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, ఆయుర్వేద డాక్టర్ బి. స్వాతి, ఫార్మసిస్ట్ రాచర్ల లక్ష్మణ్, డి. సుధాకర్, గ్రామ ప్రజలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీపిఐ ప్రజాగర్జనను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



జూన్ 4వ తేదీన కొత్తగూడెంలో జరిగే సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకరన, జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రి సత్యనారాయణలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో స్థానికంగా ఏర్పాటు చేసి కార్యక్రమంలో ప్రజా గర్జనకు సంబంధించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజా గర్జనలో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగే ఉపేందర్, చిరంజీవి,పిడిగు శంకర్, నాయకులు గోపినాథు, సీతరాం, సత్తయ్య,సాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**



ఆదర్శ అంగన్వాడీ కేంద్రంను ఆసిఫాబాద్ ఎంపిపి మల్లికార్జున్, జడ్పిటిసి సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావు కలిసి ప్రారంభించారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని రౌట సంకపల్లి, మెంగుబాయి గూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆదర్శ అంగన్వాడీ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ అంగన్వాడీ కేంద్రం రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు విమల కిష్టయ్య, బలరాం, పున్నందాస్, సిడిపిఓ తిరుపతమ్మ, సెక్రటరి శిరీష, ఏఎన్‌ఎం మమత మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు భూమిపూజ...

గ్రామాల అభివృద్ధికి తెరాస ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆసిఫాబాద్ ఎంపిపి మల్లికార్జున జడ్పిటిసి సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని కౌటగూడ గ్రామంలో పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వానకాలంలోపు వంతెన నిర్మాణ పనులు పూర్తి కావాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సుంకరి పెంటయ్య, సర్పంచ్ లక్ష్మినారాయన్, బలరాం, పున్నం చంద్, అదే లక్ష్మణ్, మాజీ కో ఆప్షన్ ముషీర్, కృష్ణ పటేల్, అంబారావు, ప్రవీణ్, భీమయ్య, కాంట్రాక్టర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నిర్మల్ వార్త

## వ్యవసాయంలో యాంత్రీకరణపై అవగాహన

**ముధోల్, ప్రభాతవార్త :**



తానూర్ మండలంలోని బామ్ని గ్రామంలో రైతులకు వ్యవసాయంలో యాంత్రీకరణ గురించి సిఆర్డి సంస్థ ప్రతినిధి కాసా దత్తు రైతులకు వివరించడం జరిగింది. మ్యాన్యువల్ సీడ్ వీడర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ యంత్రం సహాయంతో రైతులు అన్ని రకాల విత్తనాలను కావాల్సిన విధంగా విత్తుకోవచ్చు అని, కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని అన్నారు. ప్రాంతాల వారీగా ఆయా నెలలకు అనుగుణంగా వ్యవసాయానికి ఉపయోగపడేలా యంత్రాలు తయారుచేయవల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, యువకులు పాల్గొనడం జరిగిందన్నారు.

## నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండలంలోని విఠోలి, విఠోలి తాండ గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్ ఆర్.సుదర్శన్ శుక్రవారం పర్యటించారు. గ్రామంలోని నర్సరీతో పాటు పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా నర్సరీలో పెంచుతున్న మొక్కలకు ఉదయం, సాయంత్రం నీరు పోయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రకృతి వనంలో ప్రతీరోజు గడ్డిని తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేష్‌బాబు, ఏపివో శిరీష, పంచాయతీ కార్యదర్శులు గంగన్న, సంతోష్, టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రతాప్‌సింగ్, సీనియర్ మెట్లు తులసీరామ్, దిగంబర్ ఉన్నారు.

## బాసరలో భక్తుల రద్దీ

**ముధోల్, ప్రభాతవార్త :**

జేష్ట శుద్ద సప్తమి శుక్రవారం అమ్మవారి రోజు కావడంతో బాసర



అమ్మవారి సన్నిధిలో భక్తుల రద్దీ నెలకొంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## తెలంగాణ బీజేపి ఓబిసి కార్యవర్గ సభ్యుడిగా దాసరి శ్రీనివాస్ నియమకం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

తెలంగాణ బీజేపి ఓబిసి కార్యవర్గ సభ్యుడిగా దాసరి శ్రీనివాస్ నియమకం శుక్రవారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యుడిగా నియమించినుందుకు ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు అలె భాస్కర్,బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండెల్లి వేణు, నంద్యాడపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గైర్హాజరు తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**-ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు**

**-గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్**

నస్పూర్, ప్రభాతవార్త



ఉద్యోగుల గైర్హాజరు తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఉద్యోగుల హాజరు శాతం పెరిగితే ఉత్పత్తి పెరుగుతుందని ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే-7గని పై గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ ఉద్యోగులు ఎందుకు గైర్హాజరు అవుతున్నారో కారణాలు తెలుసుకొని, అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం చాలా గొప్ప విషయమని, విధులను సక్రమంగా నిర్వహించకపోతే ఆర్థిక సమస్యలు తలెత్తుతాయని, సంవత్సరానికి 100 రోజులు తగ్గకుండా విధులకు హాజరు కావాలన్నారు. కౌన్సిలింగ్ ద్వారా గైర్హాజరు ఉద్యోగుల్లో మార్పు రావాలని, లేని యెడల ఉద్యోగం కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సాయిప్రసాద్, డిజియం(ఐఈడి) చిరంజీవులు, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ మెండె వెంకటి, ఆర్కే7 గ్రూప్ ఆఫీసర్ ప్రకాష్, సంక్షేమాధికారి సంతన్, సూపరింటెండెంట్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల మీద ప్రేమ ఉంటే పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

**-మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం కొత్తగా న్యూఢిల్లీలో నిర్మించి ఈ నెల 28వ తేదీన ప్రారంభించబోతున్న పార్లమెంట్ భవనానికి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ మాల మాహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి డిమాండ్ చేశారు. అంబేద్కర్ దయవల్ల ఒక బీసీని అయిన నేను ప్రధానమంత్రిని అయ్యానని ప్రతి సమావేశంలో గొప్పగా చెప్పుకునే నరేంద్రమోదీ నిజంగా అంబేద్కర్ పై ప్రేమ ఏంటే పార్లమెంట్ భవనానికి ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని దళిత బహుజనుల నుండి డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. అడగకుండానే రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడాన్ని యావత్ దళిత బహుజన సమాజం ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. దళిత బహుజన మీద ప్రేమ ఉంటే ప్రధాన మంత్రి పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు.

# తానిమడుగులో కమ్యూనిటీ కాంటాక్ట్

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని తానిమడుగు గ్రామంలో శుక్రవారం ఏసీపీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో లక్సెట్టిపేట సీఐ కృష్ణారెడ్డి, దండేపల్లి ఎస్ఐ ప్రసాద్, లక్సెట్టిపేట ఎస్ఐ లక్ష్మణ్, జన్నారం ఎస్ఐ సతీష్, ఇరవై మంది పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత అని గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా 100 నంబర్కు ఫోన్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతవరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెంద్రం ప్రేమల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బుక్యా యశ్వంత్ నాయక్, అశోక్, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 6న సిర్పూర్ నియోజకవర్గంలో మంత్రుల పర్యటన

**-కౌటాల మండలంలో సబ్స్టేషన్ నిర్మాణానికి మంత్రుల భూమిపూజ**

**-సబ్స్టేషన్ భూమిపూజ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్నగర్, ప్రభాతవార్త :



వచ్చేనెల జూన్ 6వ తేదీన సిర్పూర్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్శాఖ మంత్రి జగదీశ్వర్రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్రెడ్డి , జిల్లా మంత్రి ఇంద్రకరణ్రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. నియోజకవర్గంలోని కౌటాల మండలంలో నూతనంగా నిర్మించనున్న 132/33 కేవి సబ్స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు శుక్రవారం సబ్స్టేషన్ నిర్మాణ భూమిపూజ స్థలాన్ని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. గతంలో విద్యుత్ కనెక్షన్ల మంజూరు ద్వారా వ్యవసాయంలో వృద్ధి సాధించి అధిక దిగుబడి రావడం ద్వారా అత్యధిక లాభాలు సాధించి ఆదర్శంగా నిలిచిన తాటిపల్లి గ్రామ రైతుల పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్ హర్షం వ్యక్తం చేశారని, ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలతో మంత్రులు రైతులతో సమావేశం నిర్వహించి భోజనం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**తాటిపల్లి గ్రామ రైతులతో వ్యవసాయశాఖ మంత్రి కార్యాలయ ఓఎస్డీ వీడియో కాల్ సంభాషణ...**

గత సంవత్సరం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కృషి మంత్రి జగదీశ్వర్రెడ్డి చొరవతో ఉచిత విద్యుత్ కనెక్షన్ల మంజూరు ద్వారా వ్యవసాయ రంగంలో వృద్ధి సాధించి అధిక దిగుబడి సాధించడం ద్వారా అత్యధిక లాభాలు పొందిన తాటిపల్లి గ్రామ రైతులతో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్రెడ్డి కార్యాలయ ఓఎస్డీ వీడియో కాల్ ద్వారా సంభాషించారు. వ్యవసాయంపై మక్కువతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ద్వారా విద్యుత్ కనెక్షన్లు మంజూరు కోసం పట్టుబట్టి సాధించి వ్యవసాయంలో అధిక దిగుబడి పొందిన పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్ కూడా హర్షం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలే నాబలం, బలగం : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, మే 26, ప్రభాతవార్త

దోర్నకల్ నియోజకవర్గంలోని ప్రజలు,కార్యకర్తలే నా బలం, బలగాం అని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దనాగారంనకు చెందిన భారాస మండల నాయకులు డాక్టర్ సర్వర్పాషా అనారోగ్యంతో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతుండటంతో పరామర్శించి ఆరోగ్య క్షేమ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ గుడిపుడి నవీన్, భారాజ జిల్లా నాయకులు మహేందర్రెడ్డి, అచ్యుతరావు, దామోదర్రెడ్డి, డాక్టర్ రవికుమార్, రఫీ పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

## కళలపై ఆసక్తి ఉన్న వారికి గొప్ప అవకాశం

**-కొప్పుల స్వరూపరాణి ఆర్సీఓ ఆదిలాబాద్ రిజియన్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



చదువుతో పాటు కళ నైపుణ్యాలు ఉన్న విద్యార్థులకు ఫైనాన్స్ స్కూల్కి చక్కటి అవకాశాలను ఇస్తుంది. పాఠ్యాంశ బోధనతో పాటు విద్యార్థులకు ఇష్టమైన కళల మీద ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారి చేత శిక్షణ ఉంటుంది. అందుకే ప్రస్తుతం ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను దరఖాస్తు చేసుకోవడానికి ప్రోత్సహిస్తున్నాం, ఆన్లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి, ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేసి రెండవ దశలో వారికి ఇష్టమైన కళానైపుణ్యాన్ని పరిశీలిస్తారు. ప్రభుత్వ రిజర్వేషన్ల నియమానుసారం సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఇతర వివరాలకు 18004254567టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించవచ్చు అని ఒ ప్రకటనలో స్వరూపరాణి తెలియజేశారు.

## పాలిటెక్నిక్ రాష్ట్రస్థాయిలో 90ర్యాంక్ సాధించిన అభిషేక్

దండేపల్లి, ప్రభాతవార్త



దండేపల్లి మండలంలోని గూడెం గ్రామానికి చెందిన తుమ్మ అభిషేక్ ఇటీవల వెలబడ్డ పాలిటెక్నిక్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 90ర్యాంకు సాధించాడు. అభిషేక్ పదవ తరగతి వరకు లక్సెట్టిపేటలోని ట్రినిటి స్కూల్లో చదివాడు తండ్రి కుమారస్వామి గూడెం గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడుగా పనిచేస్తున్నాడు తల్లి భాగ్యవతి గృహిణి ఈ సందర్భంగా అభిషేక్ మాట్లాడుతూ నా విద్యకు సహకరించిన పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపాడు జీవితంలో సాఫ్ట్వేర్ ఉద్యోగం స్థిరపడడమే తన ఆశయమని అన్నాడు.

## కౌన్సిల్ సాధారణ సమావేశము

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త





క్యాతనపల్లి పురపాలక సంఘం ఛైర్మన్ జంగం కళ అధ్యక్షతన శుక్రవారం రోజు కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 8అంశాలతో కూడిన ఎజెండాను కమిషనర్ వెంకటనారాయణ కౌన్సిల్ సభ్యులందరికి వివరించారు. అదేవిధంగా ఛైర్పర్సన్ 2అంశాలను టేబుల్ ఎజెండాగా ప్రతిపాదించారు. కౌన్సిల్ సభ్యులు అందరూ 10 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ సాగర్ రెడ్డి, మేనేజర్ నాగరాజు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ ఛైర్మన్ దళితులకు క్షమాపణ చెప్పాలి

మంథని - ప్రభాతవార్త

దళితులను కించపరిచే విధంగా జడ్పీ ఛైర్మన్ పుట్ట మదు అంబేద్కర్ నగర్లో సమావేశంలో మాదిగలు అంటు పదేపదే సంభోదిస్తూ మాట్లాడి దళితుల మనోభావాలను దెబ్బతీసిన జడ్పీ ఛైర్మన్ దళితులు క్షమాపణలు చెప్పాలని దళిత న్యాయవాది ఆర్ల నాగరాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జడ్పీఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి షెడ్యూల్ కాస్టు అనే పదాన్ని ఉపయోగించకుండా పదేపదే మాదిగలు అంటు సంభోదించటం ఏమిటన్నారు. వెంటనే జడ్పీ ఛైర్మన్ దళితులకు క్షమాపణలు చెప్పని పక్షంలో దళితులు జడ్పీ ఛైర్మన్ ఇంటిని ముట్టడిస్తారని ఆయన పేర్కొన్నారు.

# పాలిసెట్‌లో విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**-కాగజ్‌నగర్‌లో ఉచిత కోచింగ్‌లో 98 విద్యార్థుల ఉత్తీర్ణత**

**-విద్యార్థులను అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్**

*కాగజ్‌నగర్, ప్రభాతవార్త :*





పాఠశాల విద్యాశాఖ కుమ్రం భీం ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో డివిజనల్ విద్యా వనరుల కేంద్రం కాగజ్‌నగర్‌లో నిర్వహించిన ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులు పాలిసెట్‌లో ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చారు. జొర్రిగల ఆధిత్యరామ్ ఇంజనీరింగ్ విభాగంలో 120 మార్కులకు 107 మార్కులు సాధించి 257వ ర్యాంక్ సాధించారు. సంజన బుగ్గవార్ ఇంజనీరింగ్ విభాగంలో 120 మార్కులకు 106 మార్కులు సాధించి 306వ ర్యాంకు అగ్రికల్చర్ విభాగంలో 120 మార్కులకు 103.5 మార్కులు సాధించి 108వ ర్యాంక్ సాధించారు. సిందం దీప్తి ఇంజనీరింగ్ విభాగంలో 120 మార్కులకు 104 మార్కులు సాధించి 439వ ర్యాంక్‌ని సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో 105.5 మార్కులు సాధించి 124వ ర్యాంకు సాధించారు. మొత్తం 108 మంది విద్యార్థులు పాలిటెక్నిక్ కోచింగ్‌కు హాజరై పరీక్ష రాయగా 98 మంది విద్యార్థులు పాలిసెట్ ఎంట్రాన్స్ అర్హత సాధించారు. 20 వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు 40 మంది, 50 వేల లోపు ర్యాంకు విద్యార్థులు 71 మంది కలరు. పాలిటెక్నిక్ ఎంట్రాన్స్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ కో ఆర్డినేటర్ కటుకం మధూకర్, కో కన్వీనర్ గడ్డం బిక్షపతి ఉపాధ్యాయులు మామిడాల శ్రీశైలం, శాంతి కుమార్, దుర్గం మోహన్, మహమ్మద్ సాబీర్, మామిడల తిరుపతయ్య, దూడం తిరుపతిలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. రామకృష్ణ**

**-కాగజ్‌నగర్ పీహెచ్‌సీలో నెలవారి సమీక్ష**

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*




ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కుమ్రం భీం జిల్లా వైద్యాధికారి కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్లు, మెడికల్ ఆఫీసర్, భట్టుపల్లి, కాగజ్‌నగర్, నౌగాంబస్తి,, ఈస్‌గాం పీహెచ్‌సీ, సర్‌సిల్క్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలతో నెలవారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్య సిబ్బంది అన్ని వేళలా అంటుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎన్సి డి రిజిస్ట్రేషన్‌లను వేగవంతం చేయాలన్నారు. హైరిస్క్ ప్రసవాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. అన్ని హెల్త్ ఇండినేటర్స్ సేవలను మెరుగుపర్చుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలకు సేవలు అందించాలని, విధిగా నెలవారి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. క్షయవ్యాధిగ్రస్థులను ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స అందిస్తే టిబి ముక్త భారత్ దిశగా పనిచేయాలని సూచించారు. 100 శాతం చిన్నపిల్లలకు వ్యాక్సినేషన్ చేయాలని అన్నారు. ఐడిపిఎఫ్ ప్రోగ్రాంలో భాగంగా ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి 5 సంవత్సరాలలోపు పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు పంచాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సీతారాం, డిఐఓ డాక్టర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌సిడి డాక్టర్ నేహ , మెడిల్ ఆఫీసర్లు డాక్టర్ కౌసర్, డాక్టర్ క్రాంతి, హెచ్‌ఈఓలు కోటేశ్వర్‌రావు, అనిసుద్దీన్, ఎంఎల్‌హెచ్‌పిలు, సూపర్‌వైజర్లు, ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకు పాల్వాయి పాదయాత్ర

*సిర్పూర్(టి), ప్రభాతవార్త :*



సిర్పూర్ (టి) మండలంలో శుక్రవారం రోజున వెంకట్రావుపేట, లోనవెల్లి, కర్జెపల్లి, కంచరపేట గ్రామాల్లో పల్లె పల్లెకు పాల్వాయి-గడపగడపకు బీజేపి పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా పర్యటించిన భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్వాయిహరీష్‌రావు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ భాజపా నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత రైతులకు ధరణి పోర్టల్ వల్ల చాలా అన్యాయం జరిగిందని, సమస్యలను పరిష్కరించకపోగా జఠిలం చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందని విమర్శించారు. వెంటనే ధరణి సమస్యలను పరిష్కరించి ఏజెన్సీ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రెవెన్యూ డమరియు ధరణి పోర్టల్ వల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కారం చూపిస్తుందని, ఒక్క అవకాశం భారతీయ జనతా పార్టీకి ఇవ్వమని కోరడం జరిగింద.ఇ అలాగే వార్ధా నది మీద ఉన్న లోనవెల్లి, హుడ్కులి, సొండ్గాం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మరమ్మతులకు నోచుకోవక యాసంగి పంట పూర్తిగా దెబ్బతినన్నదని అన్నారు. అలాగే వడగండ్లు మరియు అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించడంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ములే శంకర్, మాజీ జడ్పిటిసి ఎల్ములే మల్లయ్య, నాయకులు మామిడి బాలాజీ కిరమరె శ్యామ్‌రావు, సందీప్, బొబ్బిలి శ్యామ్ భూసిమోహన్, బత్తిని మల్లేష్‌గౌడ్, బొర్కుట్ ప్రవీణ్, చైదరి భగవాన్ హుల్కే శశికాంత్, దుర్కే శ్యామ్‌రావు, దుర్కే బావుజీ, దుర్గం పోచం, దండెర దివాకర్, దండెర ధర్మారావు, కిర్, తదితరులు పాల్గొన్నారు.

**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

*దహెగాం, ప్రభాతవార్త :*



దహెగాం మండలం కల్వడ గ్రామ వరిధాన్యం కొనుగోలు కేంద్రం శుక్రవారం ఏఈఓ లక్ష్మి పరిశీలించారు. ఈ సదర్భంగా ఏఈఓ మాట్లాడుతూ వరి పంటలో 17శాతం తేమ ఉండే విధంగా ధాన్యంను ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు. కేంద్రంలో ఆరబోసిన ధాన్యంను పరిశీలించారు. ధాన్యంలో తాలు, రాళ్లు, రంగుమారి, ధాన్యం ఎంత శాతం ఉందో పరిశీలించారు. రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

*బెజ్జూర్, ప్రభాతవార్త :*



బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సూర్ల శంకర్ గత 4 రోజుల క్రరితం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శుక్రవారం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని ఇద్దరు కూతుళ్ల పేరుపై వారం రోజుల్లో లక్ష,లక్ష రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తానని, కుటుంబ సభ్యులకు దళిత బంధు, సూర్ల శంకర్ భార్యకు అవుట్ సౌర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, కో ఆప్షన్ సభ్యులు బషరత్ ఖానన, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సిడం సకారం, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు కొండ్ర నరేందర్ గౌడ్, ఎంపిటిసి లంగారి శ్రీనివాస్, ఉప సర్పంచ్ అడ్డూరి రాజేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్తారి, రాజారాం, దేవాజీ, జాహీద్ హుస్సేన్, వడ్డేపెల్లి శ్రీనివాస్, మహేష్, బాబురావు, లాలయ్య, రాజన్న, వినోద్, తులసిరామ్, మల్లేష్, పురుషోత్తం, కలంగిరి, షౌకత్ అలీఖాన్, శంకర్, రవి, సురేష్‌గౌడ్, వెంకటేష్, నందయ్య పాల్గొన్నారు.

## 40వ రోజుకు చేరిన వీఓఏల నిరవధిక సమ్మె

*బెజ్జూర్, ప్రభాతవార్త :*




బెజ్జూర్ మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయం ముందు ఐకేపి వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారంతో 40వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారి డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను యధావిధిగా కొనసాగించనున్నట్లు వీఓఏల సంఘం మండల అధ్యక్షులు గోరంట్ల విజయ్ కుమార్ తెలిపారు. తాము 40 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఐడి కార్డులు జారీ చేయాలని, తమకు ఇచ్చే 3900 రూపాయల వేతనంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కావున తమకు నెలకు రూ. 26 వేల వేతనం ఇవ్వాలని వారన్నారు. 10 లక్షల ఇన్సురెన్స్ మరియు వీఓఏలకు సీసీలుగా పదోన్నతులను కల్పించాలని వారు కోరారు. ఈ సమ్మెలో వీఓఏల సంఘం గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, వీఓఏలు శంకర్, నీలయ్య, దేవాజి, మధుసూదన్ పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంలోనే మానసిక ప్రశాంతత నెలకొంటుంది

**- ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్**

ఉట్నూర్, ప్రభాతవార్త:

మండలంలోని చిన్నసుద్దాగూడ గ్రామంలో రాంజీగొండనగర్‌కు చెందిన శంభులాల్ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, ఆసిఫాబాద్ నియోజక వర్గం ఎమ్మెల్యే ఆత్రం సక్కు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత పెరుగుతుందని, పూలాజీ బాబా చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పూలాజీ బాబా ఆధ్యాత్మికతను పెంపొందించి తను లేకున్నా ఆయన మాటలు మానలో ఉన్నాయని తెలిపారు. అనంతరం ప్రత్యేక హారతి కార్యక్రమంలో పాల్గొని బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పంద్రా జైవంత్‌రావు, జీవవైవిద్య కమిటీ సభ్యులు మర్సుకోల తిరుపతి, పరమేశ్వర్ సర్పంచ్, శంకర్ కోలామ్, రాములు, గోపాల్ సెట్ మానిక్‌రావు, సబ్బుల రాజన్న, మానిక్‌రావు, ఆత్రం తిరుపతి పాల్గొన్నారు.



# ఆదివాసీ రైతులకు పరిహారం వెంటనే అందించాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రభుత్వ శాఖల మధ్యలో సమన్వయ లోపం కారణంగా చెరువు నిర్మాణంలో భూములు కోల్పోయిన ఆదివాసీ రైతులకు పరిహారం వెంటనే అందించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యరాలు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని మాలేబోరిగామ గ్రామానికి చెందిన ఆదివాసీ భూ నిర్వాసితులతో కలిసి చెరువును సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. చెరువు నిర్మాణం చేపట్టి దాదాపు తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయ్యిందని, ప్రాంభోత్సవానికి వచ్చిన అప్పటి నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావ్ స్వయంగా భూ నిర్వాసితులకు నష్ట పరిహారం ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకు పరిహారం అందలేదని, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి ఇప్పటికైనా ఆదివాసీ రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఆమె వెంట నాయకులు లీలావతి, రాము, క్రాంతికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన ఉండాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని శిక్షణ అదనపు కలెక్టర్ వికాష్ అన్నారు. మండలంలోని ధనోర(బి) గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. కంటి వెలుగు వైద్యం గురించి పూర్తి వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీలను సందర్శించి పెంపకం చేసిన మొక్కలను పరిశీలించారు. కేస్లాపూర్ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నాగోబాను దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ సంతోష్‌కుమార్, ఇంద్రవెల్లి జీపీఈఓ సంజీవరావ్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు మహ్మద్ మోతేశాతం, వెంకటరమణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**- జడ్పీటీసీ చారులత రాథోడ్**

ఉట్నూర్, ప్రభాతవార్త:

నేషనల్ అకాడమీ ఆఫ్ కంస్ట్రక్షన్ (ఎన్ఏసీ) ద్వారా నిర్వహించిన మూడు నెలల ఉచిత శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ఉపాధి లేని మహిళలకు ప్రోత్సహిస్తూ శుక్రవారం జడ్పీటీసీ చారులత రాథోడ్ 50 మంది మహిళలకు రూ.8వేల విలువైన మెషిన్ కుట్లకి కావాల్సిన బాక్స్ ఫైల్, ఫైల్ కవర్, డ్రాయింగ్ షీట్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మహిళలు ఆమెను మెమోంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో రాణిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ కష్టపడాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య, ఉట్నూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్, సునీల్ జాదవ్, నాగాపూర్ సర్పంచ్‌లు అంజాద్ ఖాన్‌ని అభినందించారు.



# ఆదర్శ కళాశాలలో ఇంటర్మీయెట్ ప్రవేశ దరఖాస్తు గడువు పెంపు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చుయుటకు గడువు ఈనెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గడువు 25న ముగియగా, మరో 5 రోజులు అవకాశం కల్పించారని తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసి, బైబిసి,సీఈసి, ఎంఈసీ గ్రూపులలో గ్రూపుకు 40చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉండగా, పదో తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం ఎంపిక ఉంటుందని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఎంటువంటి దరఖాస్తు రుసుము లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చుని, పదో తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పాలిసెట్‌లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు పాలిసెటన పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు శుక్రవారం ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. పాఠశాలకు చెందిన పి.ధనుష్‌కుమార్ రాష్ట్రస్థాయి 624వ ర్యాంకు సాధించగా ,గుజ్జ శివాని 2320 ర్యాంకు సాధించిందన్నారు. అగ్రికల్చర్ విభాగంలో అదిబా తెహిమ్ 1586వ ర్యాంకు సాధించిందని, 9 మంది విద్యార్థులు 10 వేల లోపు ర్యాంకు సాధించారన్నారు. పాఠశాల నుండి మొత్తం 33 మంది పరీక్షకు హాజరు కాగా 32 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, యాజమాన్య కమిటి చైర్మన్ ప్రేమ్ కుమార్ మరియు సభ్యులు అభినందించారు.



## ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

# జాతీయ సదస్సును విజయవంతం చేయాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28న జరగనున్న జాతీయ సదస్సు విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన కార్యమ్రానికి సంబంధించిన గోడప్రతులను ఉర్దూ పాత్రికేయులతో కలిసి ఆవిష్కరించారు. ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆదిలాబాద్ యూనిట్ అధ్యక్షులు షాహిద్ అహ్మద్, అమీమర్, ఖిజర్ యాపై పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం ఆహ్వానించిన గ్రామస్తులు

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని నర్సాపూర్-బి గ్రామస్తులు ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్‌ను స్వగ్రామానికి ఆహ్వానించారు. ఉట్నూర్‌లో వచ్చిన గ్రామంలో ఉన్న పల సమస్యలు, గ్రామ అభివృద్ధి కోసం ఈనెల 28న నర్సాపూర్-బి గ్రామానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారత్ పవార్, ప్రకాష్ జోగాళే, ముకుంద్ పవార్, మోతిరాం, వినోద్ పాల్గొన్నారు.

# ముగిసిన కంటి వెలుగు కార్యక్రమం

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని లేకర్‌వాడ గ్రామంలో కంటి వెలుగు ప్రోగ్రాం ముగిసింది. ఈసందర్భంగా కంటి వెలుగు ప్రోగ్రాం సిబ్బందికి సేవలు అందించినందుకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా, జైనథ్ మండల పీహెచ్‌సీ సిబ్బంది అందరూ కలిసి కంటి వెలుగు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నయనతా, సూపర్‌వైజర్లు వేణుగోపాల్ స్వామి, సుశీల, ఏఎన్ఎం ప్రసన్న, సుమన్, ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాజమహేంద్రవరం బహిరంగ సభ ఈనెల 27 నుంచి 28వ తేదీలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వ ర్యంలో మహానాడు కార్య క్రమాన్ని నిర్వహిస్తు న్నారని, ఈకార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆదిలాబాద్ పార్లమెంట్ యూత్ అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆదరించాలి

**-బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసుగెత్తిపోయారు**

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి ఉమేష్‌రావు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని జిల్లెల్లలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆసరి బాల్‌రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ తీసి కాంగ్రెస్ పార్టీ జెండాను శుక్రవారం ఆవిష్క రించారు. అంతకు ముందు అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చీటి ఉమేష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రానికి ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి అయిన కేటిఆర్ సిరిసిల్లకు ఒక్క ఐటీ హబ్, పరిశ్రమలు తీసుకురాకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్థికంగా ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులపాలు చేసిందని మండిపడ్డారు. ప్రజల ఆలోచన మేరకే పల్లెపల్లెనా కాంగ్రెస్ జెండా పండుగ అని వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగి వేసారిరు అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌ను ప్రజలందరూ ఆదరించాలన్నారు. కర్ణా టక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో దేశం మొత్తంలో మార్పు మొదలయ్యింది అని ఆనందం వ్యక్తం చేశారు. మోరులు కట్టుడు, రోడ్లు వేసుడు అభివృద్ధి కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరిగితే అభివృద్ధి అని తెలిపారు. ఇప్పటికీ 9వ ప్యాకేజీ పూర్తికాకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో నిర్మించిన డబ్బుల బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పటికీ ఇవ్వకపోడం ఏమిటని ప్రశ్నించారు. అధికారులతో కుమ్మ క్కయి డబుల్ బెడ్ ఇల్లు అమ్ముకుం టున్నారని ఆరోపించారు. నరపజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా నియామకమైన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ, మండల నాయకులను ఉమేష్‌రావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసరి బాల్‌రాజ్, ఒరుగంటి తిరుపతి, జిల్లా యూత్ అధ్యక్షుడు సంగీతం శ్రీనాథ్, నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్, జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు ఏటి యాదవ్, ఎడమల భూపాల్‌రెడ్డి, కటకము రాజశేఖర్, కొత్త రవిగౌడ్, ఎగుర్ల ప్రశాంత్, పడాల బాల్‌రాజు, జిల్లా కార్యదర్శి, పబ్బతి కృష్ణారెడ్డి, పున్నం తిరుపతిగౌడ్, చిట్టి నరసింలు, అభిబ్, సోనిల రాజు, మనోజ్ కుమార్‌గౌడ్, ఎండి సర్దార్, ఉడుత నరేందర్, ఆసంపెల్లి కిషన్‌రెడ్డి, ఎరుకల నరేందర్, బోయిన చందు, వేల్పుల ప్రశాంత్, సొల్ల సాయి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లి లలిత 24వ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో నివాళి

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద తెలంగాణ ఉద్యమకారిణి, ప్రముఖ గాయని బెల్లి లలిత 24వ వర్ధంతి సందర్భంగా బిఎస్పీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి దాసరి ఉష ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో శుక్రవారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంత మంది రౌడీల చేత, గుండాల చేత, రాజకీయ నాయకుల హస్తంతో బెల్లి లలితను 17 ముక్కలుగా తన శరీరాన్ని నరికి వేసి భువనగిరి బావుల్లో పడేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణను సాధించుకోవాలని 1990లో ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాలో ఆధిపత్య భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా కాలుకు గజ్జ కట్టి తన గలాన్ని విప్పుతూ, పెత్తందారులకు, దొరలకు వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించారని, లలిత వర్ధంతి సందర్భంగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ భువనగిరి పట్టణాన్ని లలిత భువనగిరి అని పెడుతామని వాగ్దానం చేసినట్లు, అదేవిధంగా లలిత జన్మదినంను రాష్ట్ర పండుగగా ఆమోదిస్తామని తెలియజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, ఉపాధ్యక్షులు నల్లగోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాతుర్ అనిల్, కోశాధికారి ఎండి.రియాజ్, అసెంబ్లీ మహిళా కన్వీనర్ ఆముదాల అరుణ, కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు కుమ్మరి కుంట రవికుమార్, జూలపల్లి మండల అధ్యక్షులు సీపల్లి కొమురయ్య, ఓదెల అధ్యక్షులు పల్లె ప్రశాంత్ తదితరులున్నారు.

## ఓదెలలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎల్. కమల కుమారి మాట్లాడుతూ.... ఆయుర్వేదం అంటేనే ఆయుష్ ను పెంచే మందులని వారు పేర్కొన్నారు. ఈ మందులు బలానికి, కీళ్ళ నొప్పులకు, దగ్గు, జలుబు, అర్షమొలలు మొదలగు వ్యాధులకు ఆయుర్వేద మందులు ఉచితంగా ఇస్తామని మనం తినే ఆహార అలవాట్లకు కొన్ని తగ్గించుకోవాలని మన ఆరోగ్యానికి సంబంధించిన ఆహారాన్ని మనం తినాలని వారన్నారు. అనంతరం సంబంధిత వ్యాధీ గ్రస్థులకు చెక్ అప్ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, ఆయుర్వేద డాక్టర్ బి. స్వాతి, ఫార్మసిస్ట్ రాచర్ల లక్ష్మణ్, డి. సుధాకర్, గ్రామ ప్రజలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతు సమస్యలను పరిష్కరించాలి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు**

*వీణవంక, ప్రభాత వార్త:*

రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల కమిటి అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ.... చెక్ డ్యాంలను నిర్మించి రైతులకు సాగు నీరు అందించాలని, ఆకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతు రుణమాఫీ, నకిలి విత్తనాలను అరికట్టడం లాంటి అనేక తీర్మాణాలను చేయడం జరిగిందన్నారు. జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, జిల్లా నేత బత్తిని నరేష్, మండల కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల రవీందర్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మారం తిరుపతి రెడ్డి, సర్పంచ్ ఎనగంటి శ్రీనివాస్, కొలిపాక తిరుమల్, బిజెపి నేత ఉడుత కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బీజేపి ఓబిసి కార్యవర్గ సభ్యుడిగా దాసరి శ్రీనివాస్ నియమకం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



తెలంగాణ బీజేపి ఓబిసి కార్యవర్గ సభ్యుడిగా దాసరి శ్రీనివాస్ నియమకం శుక్రవారం బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యుడిగా నియమించినందుకు ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు అలె భాస్కర్,బండి సంజయ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండెల్లి వేణు, నంద్యాడపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి**

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిజేపి మహజన్ సంప్కర్ అభియాన్ కార్యక్రమాన్ని శక్తి భూత్ కమిటిలు విజయవంతం చేయాలని జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి గోపి అన్నారు. శుక్రవారం జిల్లా శక్తి భూత్ కమటి,కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బిజేపి తొమ్మిది సంవత్సరాల విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లందుకు మే 30నుండి జూన్ 30వరకు మహజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలను వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ ఆడేపు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు, బర్కం లక్ష్మి తదితరలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ప్రభాకర్ మృతి చెందడం బాధాకరం

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు చీటి ఉమేష్‌రావు...**

**- ప్రభాకర్ కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థికసాయం అందజేత**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని జిల్లెల్లలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన కారోబార్ మల్లమారి ప్రభాకర్ కుటుంబాన్ని చీటి ఉమేష్‌రావు పరామర్శించి శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాకర్ మృతి బాధాకరమని, చిన్న వయస్సులో గుండెపోటుతో మృతిచెందడం కుటుంబానికి తీరని లోటని అన్నారు. నిరుపేద అయిన ప్రభాకర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కంటి వెలుగుకు హాజరు కానీ వారిని గుర్తించి ఇంటి వద్దనే కంటి పరీక్షలు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పూర్తిస్థాయిలో ముందుకువెళ్తూ దిగ్విజయంగా పూర్తి చేసుకునే దశలో ఉన్నది. ఈ నేపథ్యంలో ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న శిబిరంలో కంటి వెలుగు శిబిరానికి రాలేని వారిని గుర్తించి వారి ఇంటి వద్దనే కంటి పరీక్షలు నిర్వహించి సమస్యలను గుర్తించి వారికి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాంపు నిర్వాహకులు డాక్టర్ చక్రధర్, గ్రామ సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్, శిబిరం సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే విఫలం

**-మాజీ మంత్రి చిల్కూరి రాంచంద్రారెడ్డి**

జైనథ్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని మాజీ మంత్రి చిల్కూరి రాంచంద్రరారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బెల్లూరి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికీ మన కాంగ్రెస్ అనే నినాదంతో ప్రతి గ్రామంలో ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఇంటి ఇంటికీ మన కాంగ్రెస్ నినాదంతో బెల్లూరి గ్రామానికి



వచ్చామని మాజీ మంత్రి చిట్కూరి రాంచంద్రారెడ్డి బెల్లూరి గ్రామ ప్రజలకు తెలియజేశారు. డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ మాట్లాడుతూ బెల్లూరి గ్రామంలో ప్రతి వాడలో నాటి మా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే దర్శనం ఇస్తున్నాయని ఇదే బెల్లూరి గ్రామ నడిబొడ్డు నుంచే ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్నకు సవాల్ విసురుతున్నాం. మీరు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్న ఊర్లో మేము ఓట్లు అడగం మేము ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఊర్లో మీరు ఓట్లు అడుగొద్దు అనే ఈ మా సవాలుకు సిద్దామా ఎమ్మెల్యే అని డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్ బెల్లూరి గ్రామ ప్రజల తరపున సవాల్ విసిరారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కమిటీ నాయకులు, జైనథ్ మండల కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

**-ఆర్కే7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు**

**-రక్షణ పై అవగాహన సదస్సు**

నస్పూర్, ప్రభాతవార్త

ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ మాలోత్ రాముడు అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-7గని ఉద్యోగులకు రక్షణపై ఆవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్కే-7 గ్రూపు ఏజెంట్ మాలోత్ రాముడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు ఆహార నియామాలు పా టిస్తూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడు కోవాలని, నిత్యం యోగా, వ్యాయామం సాధన చేయాలని సూచించారు. ఉద్యో గులు తమ బాధత్యలను పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం రక్షణ పై ప్రసంగించిన ఉద్యోగి శ్రీనివాస్‌కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో గని మేనేజర్ సాయిప్రసాద్, రక్షణాధికారి రవి శంకర్, గుర్తింపు సంఘం ఫిట్ సెక్రటరీ మెండె వెంకటి, ఏరియా సెక్రటరీ అశోక్, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీలు తొంగల రమేష్, రౌతు సత్యనారాయణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ



ప్రేమ్‌కుమార్, అండర్ మేనేజర్లు రవీందర్, వెంకట్ రామ్, రవితేజ, బాలకృష్ణ, లక్ష్మణ్, ఇంజనీర్ సుధీర్‌రెడ్డి, వెంటి లేషన్ అధికారి జగదీశ్వర్ రావు, సంక్షేమాధికారి సంతన్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ 9 సంవత్సరాల పాలన పూర్తి సందర్భంగా మహాజన సంపర్క అభియాన్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నరేంద్రమోడీ 9 సంవత్సరాల పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా మహాజన సంపర్క్ అభియాన్ అనే పేరుతో నెల రోజులపాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర అధికార ప్రతినిధి, పార్లమెంట్ ఇంచార్జి అల్లాపూర్ శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాలాజీ బంకెట్ హాల్‌లో బీజేపీ నిర్మల్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకంటి రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మోడీ పాలన 9 సంవత్సరాల పూర్తి సందర్భంగా నెలరోజులపాటు సంపర్క్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రపంచ దేశాలు నరేంద్రమోడీని ప్రపంచనేతగా అభివర్ణిస్తుంటే కేసీఆర్ తెలంగాణలో అవినీతికి



రారాజుగా పేరొందారని ఎద్దేవచేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ తీర్మాణాన్ని ప్రవేశపెట్టి ప్రతిపాదిస్తూ తీర్మాణించడం జరిగిందన్నారు. నిర్మల్ జిల్లాలో డి1 పట్టాల పేరుతో అవినీతి పేరుకుపోయిందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి ఇచ్చినటువంటి కేంద్ర నిధులకు జిల్లా కార్యవర్గం ధన్యవాదాలు తెలపడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహ ఇంచార్జి మ్యాన మహేష్, పార్లమెంట్ కన్వీనర్ అయ్య న్నగారి భూమయ్య, ప్రధాన కార్యదర్శులు మెడిసెమ్మ రాజు, సామ రాజేశ్వర్‌రెడ్డి, పడిపెల్లి గంగాధర్, డాక్టర్ మల్లి కార్జున్‌రెడ్డి, రామారావు పటేల్, మోహన్‌రావు పటేల్, జట్పిటిసి జానకిబాయి, నారాయ ణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నాయుడు మురళీ, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, గంగా భూషణ్, మిట్టపల్లి రాజేందర్, శ్రావణ్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, సీనియర్ నాయకులు అంజుకుమార్‌రెడ్డి, ముత్యంరెడ్డి, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

వేమనపల్లి, ప్రభాతవార్త

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ రూరల్ సర్కిల్ ఇన్సెపెక్టర్ విద్యాసాగర్, నీల్వాయి ఎసనఐ సుబ్బారావు బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ సిబ్బందితో కలిసి పోలీస్ స్లేషన్ పరిధిలోని నీల్వాయి ఫారెస్ట్ రోడ్ గుండా మల్లంపేట్ గ్రామాల వరకు గల బ్రిడ్జ్, కల్వర్ట్‌లను, అనుమానిత ప్రదేశాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సీఐ నీల్వాయి పోలీస్ సేష్టన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు, ఆర్‌ఓపి ఏరియా డామినేషన్ నిర్వహించడం జరుగుతుందని, అదే విధంగా మీ నివాస ప్రాంతాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమాన్పదంగా కనిపించినట్లయితే, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలి, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.





# జిల్లాలోని యువతకు రేవయ్య ఆదర్శప్రాయుడు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :

జిల్లాలోని యువతకు సివిల్స్ ర్యాంకర్ రేవయ్య ఆదర్శ ప్రాయుడని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి తెలిపారు. కలెక్టర్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో సివిల్స్‌లో 410వ ర్యాంకు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన రేవయ్యను ఘనంగా సన్మానించారు. ఆమెను కలిసిన రేవయ్యతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ ఆదివాసి జిల్లా నుండి ఉత్తమమైన ర్యాంకు సాధించడం గర్వకారణం అన్నారు. జిల్లాలోని ప్రతీ విద్యార్థి రేవయ్యను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నారు. పేదరికం జయించి ఉన్న లక్ష్యాన్ని సాధించిన రేవయ్య ఎంతో మంచికి స్ఫూర్తిగా నిలూస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ రామ్ మోహన్‌రావు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్‌ను స్మార్ట్ సిటీ మార్చేందుకు కోట్లాది నిధులు

**-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేలా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. ప్రజల వద్దకే పుర ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 12వ వార్డు పరిధిలో వినతులను స్వీకరించారు. పుర అధికారులు ప్రజలు ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కార మార్గాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలు పురపాలక కార్యాలయానికి వచ్చే అవసరం లేకుండా వారి వద్దకే వెళ్లి ప్రజావాణి ఏర్పాటు చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తమ తమ సమస్యలను చైర్మన్‌తో పాటు అధికారులకు విన్నవించగా వాటికి సత్వర పరిష్కార మార్గాలు చూపారు. ఇదే క్రమంలో ఓ వృద్ధురాలు తన సమస్యనను తెలియజేయగా స్పందించిన చైర్మన్ తక్షణమే పుర అధికారిని వృద్ధురాలితో పంపి సమస్య పరిష్కరమయ్యేలా ప్రత్యేక చొరవ చూపారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పవన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శైలజ, ఎస్సై నరేందర్, డీఈ యునుస్, ఆర్‌ఓ జాదవ్ కృష్ణ, ఆర్‌ఐ శివప్రసాద్, కలిమ్ పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎన్‌హెచ్‌ఎం ఈసీఆర్‌పీ కేంద్ర తనిఖీ బృందం సభ్యులు బాల సుబ్రమణ్యం, ఎస్ఆర్ అనంత కుమార్ అన్నారు. ఇంద్ర వెల్లి మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిని శుక్ర వారం కేంద్ర బృందం సభ్యులు తనిఖీ చేశారు. వైద్య ఆరోగ్య సేవలతో పాటు వైద్య సిబ్బంది పనితీరు, రోగుల వైద్యంపై ఆరా తీశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వ వైద్యం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు పాహిద్దల వర్షి, సంజీవకుమార్, అనంత పద్మాసభ రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారులు జె. శ్రీనివాస్రావ్, శ్రీకాంత్, వైద్యులు ఉన్నారు.

# సిఈఐఆర్, పోర్టల్‌తో "మొబైల్ ఫోన్ లభ్యం"

వేమనపల్లి, ప్రభాతవార్త



ఇటీవల కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన వెబ్‌సైట్‌లో సాంకేతిక సహా యంతో మిస్సయిన ఫోన్‌ను గుర్తించి, బాధితులకు అందించి నట్లు మంచిర్యాల జిల్లా చెన్నూర్ రూరల్ సిఐ విద్యా సాగర్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు తెలి పారు. సిఐ కథనం మేరకు నీల్వాయి స్టేషన్ పరిధిలోని, వేమనపల్లి మండల కేంద్రమైన, గ్రామానికి చెందిన కొండ రజిన్ ఈ నెల 07న తన మొబైల్ ఫోన్ మిస్సయింది. అది గుర్తించిన బాధితుడు వెంటనే నీల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వివరాలు నమోదు చేసి, మిస్సయిన ఫోన్‌ను గుర్తించి, బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ బాధుతులు ఎవరైనా ఫోన్‌ను కోల్పోతే వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను నేరుగా బ్లాక్ చేసుకోవచ్చు, తద్వారా కోల్పోయిన ఫోన్‌ను తిరిగి తొందరగా పొందవచ్చని తెలిపారు.